# జైపాల్‌యాదవ్ విజయం తథ్యం

- రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి
- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తోట గిరియాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ వైస్‌చైర్మన్ తోట గిరియాదవ్

ఆమనగల్లు, డిసెంబర్ 1 : కల్వకుర్తి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ విజయం తథ్యమని ఏఎంసీ వైస్‌చైర్మన్ తోటగిరియాదవ్ అన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు మరోమారు ఘన విజయాన్ని కట్టబెడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేసిన జైపాల్‌యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ సునాయసంగా అధికారం చేక్కించుకుంటుందని, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం పీటంమీద కూర్చుంటారన్నారు. దాంతో ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఎగ్జిట్‌పోల్స్‌ను చూసి కార్యకర్తలు భయపడవద్దని 2014, 2018 లో కూడా కొన్ని సర్వే సంస్థలు బీఆర్‌ఎస్‌కు అధికారం రాదని చెప్పారు.. కానీ 2014, 2018లో అధికారం దక్కించుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, కమఠం వెంకటయ్య, కొమ్ముప్రసాద్, కాలేవిక్రం, చలిచీమల సతీశ్, సైదులు, మీసాల కృష్ణయ్య, జంతుకశివ, దారయాదయ్య ఉన్నారు.

### కేసీఆర్ మూడోసారి సీఎం ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

వెల్దండ డిసెంబర్ 1 : రాష్ట్రంలో మూడోసారి అధికారం చేపట్టేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం అవుతారని బీఆర్‌ఎస్ జిల్లా యువ నాయకులు పాల చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలు పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో కుట్రలు, తప్పుదారులు పట్టిందన్నారు. అయినా ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకున్నారన్నారు. కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమైందన్నారు. పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దన్నారు. పార్టీ గెలుపుకోసం కృషి చేసిన కార్యకర్తలకు, సహకరించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో చెదరుపల్లి బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సహదేవ్‌యాదవ్, నాయకులు శేఖర్, శివయాదవ్, రాంబాబు, తిర్పతయ్యగౌడ్, బచ్చన్నగౌడ్ ఉన్నారు.

# సమరం ముగిసింది..

## విశ్రాంతి దొరికింది

కల్వకుర్తి, డిసెంబర్ 1 : ఎన్నికల సమరం ముగియడంతో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శుక్రవారం ఉదయం నమస్తే తెలంగాణ పత్రికను చదువుతూ విశ్రాంతి తీసుకున్నారు.



నమస్తే తెలంగాణ దినపత్రిక చదువుతున్న జైపాల్‌యాదవ్

# శివస్వాములకు అన్నదానం



శివస్వాములకు భోజనాన్ని వడ్డిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్ 1 : పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శివస్వాములకు శుక్రవారం కల్వకుర్తికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి దంపతులు అన్నదానం చేశారు. గురుస్వామి ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో శివమాలలు ధరించిన స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌రెడ్డి శివభక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదానం చేసిన శ్రీకాంత్‌రెడ్డి దంపతులను గురుస్వామి ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో శివస్వాములు శాలువాలు కప్పి సన్మానించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని గురుస్వామి కోరారు. కార్యక్రమంలో జంగయ్య, ఆంజనేయులు, వెంకటయ్యగౌడ్, నర్సింహగౌడ్, రాజుగౌడ్,రాములు, కాశీం, నిరంజన్, పర్వతాలు, రాఘవేందర్, రాజుయాదవ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంతూనాయక్ సేవలు చిరస్మరణీయం

కడ్తాల్, డిసెంబర్ 1 : నియోజకవర్గంలోని గిరిజనుల అభివృద్ధికి మాజీ ఎంపీపీ, మైసమ్మతల్లి ఆలయ ట్రస్ట్ మాజీ చైర్మన్, దివంగత రమావత్ పంతూనాయక్ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని మైసిగండిలో పంతూనాయక్ 16వ వర్ధంతిని నిర్వహించారు. పంతూనాయక్ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, మైసిగండి గ్రామంలో పంతూనాయక్ విగ్రహానికి, ఆయ న ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాల అభివృద్ధికి పంతూనాయక్ ఎనలే ని సేవలు చేశారని తెలిపారు. మైసమ్మతల్లి ఆలయ అభివృద్ధికి పంతూనాయక్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైసమ్మతల్లి ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి, తాసీల్దార్ జ్యోతి, సర్పంచ్ తులసీరాంనాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్‌గౌడ్, నాయకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, నర్సింహ, శ్రీరాములుగౌడ్, రాందాసు, అమృనాయక్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.



పంతూనాయక్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు, నాయకులు

# తగ్గిన పోలింగ్‌శాతం



కర్కల్‌పహాడ్‌లో ఓటు వేయడానికి క్యూలైన్లో నిల్చున్న ఓటర్లు (ఫైల్)

కడ్తాల్, డిసెంబర్ 1 : మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కర్కల్‌పహాడ్, మైసిగండి, గాన్గుమార్లతండాలో ఓటు వేయడానికి ఓటర్లు సాయంత్రం బారులు తీరడంతో పోలింగ్ ముగియడానికి ఆలస్యమైంది. మండలంలో మొత్తం 33,943 ఓట్లకుగానూ, 28,122 ఓట్లు పోలవ్వగా... 82.85 పోలింగ్ శాతం నమోదైనట్లు ఉపఎన్నికల అధికారి ముంతాజ్ తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో 88.41 పోలింగ్‌శాతం అవ్వగా, ఈ ఎన్నికల్లో ఓటింగ్ 6 శాతం పోలింగ్ తక్కువగా నమోదైంది.

# హెచ్‌ఐవీపై అవగాహన ఉండాలి



హెచ్‌ఐవీపై అవగాహన కల్పిస్తున్న వెంకటదాస్

- ఉప జిల్లా వైద్యాధికారి వెంకటదాస్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 1 : హెచ్‌ఐవీపై ప్రతిఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని, అవగాహన ద్వారా మాత్రమే ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ సాధ్యమని జిల్లా ఉపవైద్యాధికారి సూచించారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాశాఖ, మధర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హెచ్‌ఐవీపై ప్రతిఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి నియంత్రణ సాధ్యమని సూచించారు. ఆశ కార్యకర్తలు ఏఎన్ఎంలు వ్యాధిగ్రస్తుల సమాచారాన్ని గోప్యత పాటిస్తూ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ప్రభుత్వ దవాఖానలో ఐసీటీసీ కేంద్రంలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ నియంత్రణకు వైద్యాధికారులు సిబ్బంది, రెడ్‌క్రాస్ సభ్యులు, ఆశ కార్యకర్తలు, మధర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఉద్యోగులతో వ్యాధి నియంత్రణకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ నారాయణస్వామి, జిల్లా ఉపమలేరియా అధికారి శ్రీనివాసులు, రెడ్‌క్రాస్ సెక్రటరీ రమేశ్‌రెడ్డి, యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, ఎంపీహెచ్‌వో విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యంగా ఉండాలి : జడ్జి సబిత

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 1 : ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యంపై జాగ్రత్తగా వ్యవహరించాలని జడ్జి సబిత అన్నారు. శుక్రవారం పట్టణంలోని మధర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. కాగా సబ్‌జైల్‌ను సందర్శించి ఖైదీలకు వండుతున్న వంటలను తనిఖీ చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉండి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని వారికి న్యాయవాదిని నియమిస్తుందన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, సూపరింటెండెంట్ నాగరాజు పాల్గొన్నారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న జడ్జి సబిత